క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: గాంధీ

మియాపూర్: నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ మయూరీనగర్, టీఎస్‌నగర్, రెడ్డి కాలనీలలో రూ. 87 లక్షల వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, హమీద్‌పటేల్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, జలమండలి అధికారులతో కలిసి ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. జలమండలి అధికారులు రాజశేఖర్, డీజీఎం నాగప్రియ, మేనేజర్లు సాయి చరిత, పూర్ణేశ్వరి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలను అడ్డుకోవాలని తహసీల్దార్‌కు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

శేరిలింగంపల్లి: సిద్దిఖ్ నగర్‌లోని ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండ చర్యలు తీసుకోవాలని జనం కోసం సంస్థ అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శేరిలింగంపల్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. గతంలో కాపాడిన సదరు ప్రభుత్వ భూమిని దళారుల అండతో తిరిగి కబ్జా అవుతుంటే రెవెన్యూ విభాగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో నేతలు చందు, దిలీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించింది. పటాన్‌చెరు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత శని, ఆదివారాల్లో నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 22 మందిని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు. పట్టుబడిన వాహనదారులను సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా జడ్జి 14మందికి ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున, ఆరుగురికి రూ.3 వేలు, మరో ఇద్దరికి రూ.5 వేల చొప్పున జరిమానా విధించినట్లు తెలిపారు.

బోరుమోటారు ప్రారంభం

జిన్నారం(పటాన్‌చెరు): నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా స్పందించి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలోని దాచారం గ్రామంలో నీటి సమస్య ఉందని ఇటీవల స్థానికులు కాటాను కోరగా స్పందించి కాటా శ్రీనివాస్‌గౌడ్ తన సొంత నిధులతో సోమవారం బోరుమోటారు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె కృష్ణ, వైస్ఎంపీపీ గంగు రమేశ్, నాయకులు అర్జున్, రాజుగౌడ్, శ్రీనివాస్, రాజు వీరేష్ పాల్గొన్నారు.

నీలం మధును గెలిపించుకుంటాం

ముదిరాజ్ సంఘం సభ్యుల ఏకగ్రీవ తీర్మానం

పటాన్‌చెరు టౌన్: బీసీ సబ్బండ వర్గాల నేత నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా ఉంటూ ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపుతామని బొల్లారం మున్సిపాలిటీ, నాల్తూర్‌కు చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. బొల్లారం మున్సిపాలిటీకి చెందిన మాజీ సర్పంచ్ మన్నె స్వామి ముదిరాజ్, నల్తూర్ గ్రామపంచాయతీ కొర్లకుంట ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులు సోమవారం చిట్కుల్ గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం నీలం మధును సన్మానించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ ఇది ఒక గ్రామం మున్సిపాలిటీలకే పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు న్యాయం జరిగే వరకూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె రాములు, తలారి కృష్ణ, రవీందర్, రమేష్, చెన్నయ్య, నారబోయిన శ్రీనివాస్, మహేష్, శ్రీశైలం, పర్వతాలు, గోపాల్, సత్తయ్య, నాగేష్, సుధాకర్, రాజు, నర్సింలు, స్వామి, నరసింహ, శ్రీనివాస్, వెంకటేశ్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ జరిగేనా?

“హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న మంజీరా పైప్‌లైన్ రోడ్డు ఇరుకుగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. లింగంపల్లి చౌరస్తా నుంచి మూసాపేట్ వరకు పైప్‌లైన్ రోడ్డు ద్వారా నేరుగా వెళ్లవచ్చు. ఈ రోడ్డు ఇప్పటికే లింగంపల్లి నుంచి హఫీజ్‌పేట్ వరకు 100 ఫీట్ల రోడ్డు మంజూరు కాగా కానీ లింగంపల్లి నుంచి మైహోం జువెల్ వరకు మాత్రం పనులు ప్రారంభం కాలేదు.”

- ఇరుకు రోడ్డుతో తప్పని ట్రాఫిక్ కష్టాలు
- గుంతలతో వాహనదారుల బెంబేలు
- ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని స్థానికుల వినతి



హఫీజ్‌పేట్ నుంచి హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ వెళ్లే దారిలో జలమండలి ప్రహరీ వద్ద ఇరుకుగా ఉన్న రోడ్డు

హఫీజ్‌పేట్: మై హోం నుంచి హఫీజ్‌పేట్ రైల్వే అండర్ బ్రిడ్జి వరకు డబుల్ రోడ్డు పూర్తి అయ్యింది. అక్కడ నుంచి గోకుల్ ప్లాట్స్ వరకు రోడ్డు ఇరుకుగా మారింది. జలమండలి మంచి నీటి రిజర్వాయర్లు ఉండడంతో పాటు పక్కన రైల్వే ట్రాక్ వెళ్తుంది. ఏళ్ల తరబడి వేలాది వాహనాలు మియాపూర్, హఫీజ్‌పేట్ మదీనాగూడ, చందానగర్ నుంచి మాదాపూర్‌లోని ఐటీ కంపెనీలకు వెళ్తుంటారు. హఫీజ్‌పేట్ రైలే స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కనే భారీగా స్క్రాప్



వేశారు. దీంతో మరింత రోడ్డు ఇరుకుగా మారింది.

- ట్రాఫిక్ సమస్య పరిష్కారంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ లింక్ రోడ్లు, ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మిస్తుందని అందులో భాగంగా ఈ రోడ్డు కూడా విస్తరించాలని స్థానికులు కోరుతున్నారు.
- హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ కింద నుంచి గోకుల్ ప్లాట్స్ వరకు వెంటనే విస్తరణ చేపట్టాలి
- జలమండలి ప్రహరీ, దక్షిణ మధ్య రైల్వేలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి ఇరుకుగా మారిన రోడ్డును విస్తరించేలా చర్యలు తీసుకోవాలి.
- రోడ్డు చిన్నదిగా మారడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.
- జలమండలి ప్రహరీను తగ్గించి కొంత మేర రోడ్డు విస్తరణ చేపట్టాలి.
- మియాపూర్, మదీనాగూడ, బోల్లారం తదితర ప్రాంతాల వాహనదారులకు రోడ్డు విస్తరణ చేస్తే హైటెక్‌సిటీకి వెళ్లేందుకు ట్రాఫిక్ సమస్యతో పాటు కొంత మేర దూరం తగ్గుతుంది.
- లింక్ రోడ్డులో భాగంగా మంజీరారోడ్డును కూడా విస్తరణ చేపట్టాలి
- హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు పక్కనే వేసిని స్క్రాప్ డంపింగ్‌ను వెంటనే తొలగించాలి.

ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి



ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ మార్గంగా ఉన్న హఫీజ్‌పేట్ రోడ్డును విస్తరించేలా స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవాలి. ఇప్పటికే అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఇరుకు రోడ్డుపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు.

– మనోజ్, ఓల్డ్ హఫీజ్‌పేట్

పనులను చేపట్టాలి



హఫీజ్‌పేట్ మంజీరా రోడ్డు మార్గాన్ని విస్తరిస్తే మూసాపేట్, మాదాపూర్‌కు 10 నిమిషాలలో వెళ్లవచ్చు. ఐటీ కంపెనీ ఉద్యోగుల వాహనాల ట్రాఫిక్ సమస్యను కూడా అధిగమించవచ్చు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తినప్పుడు, వర్షాకాలంలో కూడా ఈ రోడ్డు మార్గం వాహనాలకు ప్రత్యామ్నాయంగా ఉంటుంది.

– నవీన్, యూత్‌కాలనీ

మరణిస్తూ నలుగురికి ప్రాణదానం

కిడ్నీలు, లివర్, లంగ్స్ దానం చేసిన కీర్తి శిల్పి కుటుంబ సభ్యులు



కీర్తి శిల్పి (ఫైల్)

గచ్చిబౌలి: రోడ్డు ప్రమాదంలో మరణించినా తన అవయవ దానంతో మరో నలుగురికి ప్రాణంపోసింది ఓ ఇల్లాలు. కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉండె ఇన్‌కం ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్ భార్య కీర్తి శిల్పి(33) కొడుకుతో కలిసి షాపింగ్ కోసం బైక్‌పై బయలుదేరారు. బైక్ వెళుతుండగా అడ్డు వచ్చిన కుక్కను తప్పించబోయి కింద పడ్డారు. తండ్రీకొడుకులకు ఎలాంటి గాయాలు కాలేదు. కీర్తి శిల్పి తలకు బలమైన గాయాం కావడంతో కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. నాలుగు రోజుల పాటు వైద్యులు ఆమెను రక్షించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆదివారం కీర్తి శిల్పి బ్రెయిన్ డెడ్ అయ్యారు. దీంతో అవయవ దానంపై భర్త, కుటుంబ సభ్యులు, బంధువులకు అవయవదాన సమన్వయకర్తలు కౌన్సిలింగ్ చేశారు. కుటుంబ సభ్యులు అంగీకరించడంతో కీర్తి శిల్పి కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులను దానం చేశారు. చనిపోతూ నలుగురి జీవితాల్లో వెలుగు నింపినందుకు గర్వంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. జీవన్‌దాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీన్ చానెల్ ద్వారా అవసరం ఉన్న చోటికి అవయవాలు తరలించామని జీవన్‌దాన్ కమిటీ సభ్యులు తెలిపారు.

మారథాన్ ఉద్యోగుల్లో ‘ఆప్టమ్’ టాప్

సాక్షి, సిటీబ్యూరో: మారథాన్ ఈవెంట్‌లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్న సంస్థగా నగరానికి చెందిన ఆరోగ్య సేవల సంస్థ ఆప్టమ్ నిలిచింది. దీంతో సంస్థకు గరిష్ట ఉద్యోగుల భాగస్వామ్యంకు గాను ప్రత్యేక ట్రోఫీని నిర్వాహకులు అందజేశారు. ఆప్టమ్ నుంచి 1005 కంటే పైగా ఉద్యోగులు పాల్గొనగా, వీరిలో 841 పురుషులు, 164 మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆప్టమ్ గ్లోబల్ సొల్యూషన్స్ ఎండీ ఉమా రత్నం కృష్ణన్ మాట్లాడుతూ... తమ ఉద్యోగులలో ఆరోగ్య స్పృహకు ఈ భాగస్వామ్యం అద్దం పడుతుందన్నారు. మరింతగా దీన్ని పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

హెచ్‌సీయూ డిపోలో రక్షాబంధన్ వేడుకలు



రాయదుర్గం: రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బ్రహ్మకుమారీస్ సంస్థ మహిళా ప్రతినిధులు ప్రముఖులను కలిసి రాఖీలు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా సోమవారం గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ ఆర్టీసీ డిపోలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. డిపో మేనేజర్ మురళీధర్‌రెడ్డిని కలిసి రాఖీలను కట్టారు. అనంతరం బ్రహ్మకుమారీస్ సంస్థ మహిళా ప్రతినిధులు డీఎంతోపాటు ఇతర డిపో అధికారులు, ఉద్యోగులకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన ‘మిస్టర్ ఇండియా’ పోటీలు



నటుడు రాహుల్‌దేవ్‌కు స్వాగతం పలుకుతున్న సుహాసిని

లక్డీకాపూల్: మిస్టర్ ఇండియా సీజన్–1 గ్రాండ్ ఫినాలే పోటీలు కలర్ ఫుల్‌గా ముగిశాయి. హైటెక్ సిటీలోని నొవాటెల్ హోటల్‌లో జరిగిన పోటీల్లో 30 మంది ఎంపికయ్యారు. దేశంలోని వివిధ నగరాల్లో నిర్వహించిన ఆడిషన్స్‌లో వీరిని ఎంపిక చేసినట్టు గ్లోబల్ హ్యాండ్సమ్ ట్రెజర్ ఫౌండర్, డైరెక్టర్ సుహాసిని పందెం తెలిపారు. ర్యాంప్ టైటిల్ దక్కించుకునేందుకు వీరంతా పోటీ పడ్డారన్నారు. పోటీల్లో గ్లోబల్ హ్యాండ్సమ్ ట్రెజర్ మిస్టర్ ఇండియా విజేతకు బాలీవుడ్ నటుడు రాహుల్ దేవ్ ట్రోఫీని అందజేశారు. కార్యక్రమానికి కొరియోగ్రాఫర్‌గా ఇంటర్ నేషనల్ కొరియోగ్రాఫర్ కరిష్మా భల్లా వ్యవహరించారు.

చిన్నారులను క్రీడల్లో ప్రోత్సహించాలి

మాదాపూర్: పిల్లలను ఆటలలో ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్‌రంజన్ పేర్కొన్నారు. సోమవారం మాదాపూర్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ఫ్లిప్ట్ స్టార్టప్ యాప్‌ను బ్యాడ్మింటన్ మాజీ క్రీడాకారుడు, బ్యాట్మింటన్ జాతీయ కోచ్ పుల్లెల గోపీచంద్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జయేశ్‌రంజన్ మాట్లాడుతూ... పిల్లలను వీలైనంత వరకు గ్యాడ్జెట్స్‌కు దూరంగా ఉంచాలని తెలిపారు. శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమయ్యే క్రీడల పట్ల ఆసక్తి కనబరిచేలా ప్రోత్సహించాలన్నారు. ఫ్లిప్ట్ యాప్ పిల్లల రోజువారీ యాక్టివిటీలను మానిటరింగ్ చేస్తుందని ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఫిజికల్ లిటరసీ



యాప్‌ను ప్రారంభించిన జయేశ్‌రంజన్ తదితరులు

ఎంతో ముఖ్యమని, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ జిమ్నాస్టిక్స్ క్రీడాకారిణి అరుణా రెడ్డి, మనోజ్, పావని తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో మిలటరీ మద్యం సరఫరా

నిర్వాహకులపై కేసు నమోదు

హఫీజ్‌పేట్: ఓ పార్టీలో సరఫరా చేస్తున్న డిఫెన్స్ మద్యంను శేరిలింగంపలి మండల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ సమాచారం మేరకు... ఏపీలోని ప్రకాశం జిల్లా సంతముగులురు మండలం అడవిపాలం గ్రామానికి చెందిన వెంకట్రావు(40) చందానగర్‌లోని జీఎస్ఎం మాల్‌లోని మధురా బ్యాంకెట్ హాల్ లీజ్‌కు తీసుకొని నడిపిస్తున్నాడు. ఆదివారం రాత్రి 9.45 గంటలకు స్థానిక వ్యక్తికి సంబంధించిన జన్మదిన వేడుకల పార్టీ నడిపిస్తున్నాడు. నిబంధనలకు విరుద్ధంగా డిఫెన్స్ నుంచి తీసుకొచ్చిన మద్యం బాటిళ్ల వేడుకల్లో సరఫరా చేస్తున్నాడు. సాధారణ తనిఖీలలో భాగాంగా శంషాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ శంషాబాద్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్‌లు సంయుక్తంగా కలిసి జీఎస్ఎం మాల్‌లోని మధురా బ్యాంకెట్ హాల్‌లో జరుగుతున్న వేడుకను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పార్టీలో డిఫెన్స్ మద్యం సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో పార్టీలో ముమ్మరంగా తనిఖీలు చేయగా 32 డిఫెన్స్ మద్యం బాటిళ్ల దొరికాయి. వాటి విలువ రూ. 1.30 లక్షలు ఉంటుందని వారు పేర్కొన్నారు. మేనేజర్ వెంకట్రావును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని స్టేషన్‌కు తరలించారు. తనిఖీలలో డీటీఎఫ్ ఎస్ఐ శ్రీకాంత్, శేరిలింగంపల్లి ఎక్సైజ్ ఎస్ఐలు శ్రీనివాస్, వీరబాబు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం

- రూ. 4 కోట్ల వ్యయంతో డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లి: లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నదని ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ తెలిపారు. సోమవారం లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డ్రైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, మంజుల రఘునాథ్‌రెడ్డి, హమీద్ పటేల్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు వర్షం వస్తే ఇబ్బందులకు గురవుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలకు వారం రోజుల పాటు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడంతో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ వెంటనే డ్రైన్ నిర్మాణం కోసం రూ. కోట్లు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే ఫ్లైఓవర్స్ నిర్మాణంలో పాల్గొనే ఇంజనీర్లతో లెవల్స్ వేయించామని, వరద సాఫీగా వెళ్లేలా నిర్మాణం చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు రెండు నెలలు ట్రాఫిక్‌ను మళ్ళిస్తే పనులు పూర్తి చేస్తామన్నారని తెలిపారు. ఈ విషయంలో ట్రాఫిక్, పోలీసు అధికారులతో కూడ మాట్లాడుతున్నామన్నారు. అదే విధంగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సమాంతరంగా మరో ఆర్‌యూబీ కానీ, రైల్ ఓవర్ బ్రిడ్జినైనా నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. కల్వరి టెంపుల్ వద్ద, జీహెచ్ఎంసీ శేరిలింగంపలి జోనల్ ఆఫీస్ రోడ్డులో పాపిరెడ్డి కాలనీ వద్ద ఫ్లైఓవర్ల నిర్మాణం చేయడం వలన ట్రాఫిక్ సాఫీగా సాగి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. మాజీ కౌన్సిలర్లు వీరేశంగౌడ్, రఘుపతిరెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, మోహన్‌గౌడ్, సోందాస్, నాయకులు రఘునాథ్‌రెడ్డి, రాజుయాదవ్, ఉరిటి వెంకట్రావ్, రవీందర్‌గౌడ్, రాంబాబు, పద్మారావు, యాదగిరిగౌడ్, గోపాల్‌యాదవ్, జనార్ధన్‌రెడ్డి, కవిత, గుడ్ల ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద డ్రైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గాంధీ తదితరులు

ఉచిత కంటి పరీక్షలు

హఫీజ్‌పేట్: మదీనాగూడలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారని.. అలాంటి కళ్లను చాలా జాగ్రత్తగా కాపాడుకుంటేనే ప్రపంచాన్ని చూడగలుగుతామన్నారు. పేదల సౌలభ్యం కోసం సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలను, ఆపరేషన్లు చేయిస్తున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్, నాయకులు శ్రీధర్ గౌడ్, యాదగిరి, సత్యనారాయణ, సురేష్ యాదవ్, శివ, కృష్ణ, బండారి రమేష్, మల్లేష్, దయాకర్‌రెడ్డి, యూసుఫ్, గణేష్, శ్రీనివాస్, ప్రసాద్, కృష్ణంరాజు, రాము, పద్మా, రేణుక తదితరులు పాల్గొన్నారు.



కళ్లద్దాలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్

ఆశీర్వదించండి.. ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తా

శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్



బీజేపీ కరపత్రాలను ప్రజలకు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, రవికుమార్‌యాదవ్

హఫీజ్‌పేట్: గతంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి, ఊహించని రీతిలో చేసి చూపిస్తాను అని శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ పేర్కొన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ సుభాష్‌నగర్, హుడాకాలనీలో 83వ రోజుల గడపగడపకూ బీజేపీ రవన్న ప్రజాయాత్ర కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్ నిర్వహించిన పాదయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భిక్షపతియాదవ్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గం అమ్మానాన్న లేని అనాథగా మారిపోయిందని, రాజకీయాలంటే కేవలం కబ్జాలు, డబ్బులు సంపాదించడమే ఏకైక లక్ష్యంగా ఎంచుకున్న ప్రజా ప్రతినిధులు ఉన్నంత వరకు ప్రజలకు న్యాయం జరగదన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి సేవకుడు అన్నా అంటే నేనున్నా అనే వ్యక్తి మా తండ్రి భిక్షపతి యాదవ్ అడుగుజాడల్లో నడుస్తానని నన్ను ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ నాయకులు రవిముదిరాజ్, గణేష్‌ముదిరాజ్, అశోక్, రమేష్, శ్రీనివాస్, రాజు, రాము, రమేష్, శివ, నర్సింహ, దేవానంద్ పాల్గొన్నారు.

గచ్చిబౌలిలో గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ ప్రారంభం

గచ్చిబౌలి: అడ్వాన్స్‌డ్ గ్రోహెయిర్, గ్లోస్కిన్ క్లినిక్ 23వ శాఖను సోమవారం గచ్చిబౌలిలో ప్రారంభించారు. ఇది హెయిర్ రీగ్రోత్, స్కిన్ ట్రీట్‌మెంట్‌లో ప్రముఖ బ్రాండ్‌గా పేరుగాంచింది. ఈ క్లినిక్‌లో అత్యున్నతమైన సేవలను అందుబాటులోకి తెస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన నిమ్స్ ప్రొఫెసర్, హెచ్ఓడీ, జనరల్ మెడిసిన్, జెరియాట్రిక్స్ డాక్టర్ వై.సత్యనారాయణ సినీనటుడు రవివర్మతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాండ్ ఓనర్, మేనేజింగ్ డైరెక్టర్ శరన్‌వేల్‌జీ, ఫ్రాంచైజీ యజమానులు హరిణ్యగాని, శ్రీధర్ పురుషోత్తం, డాక్టర్ రాధికారెడ్డి యాదాటి పాల్గొన్నారు.



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

మళ్లీ బీఆర్ఎస్‌దే విజయం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్ పరిధిలో మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డితో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కోట్లాది రూపాయలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని తెలిపారు. కార్యక్రమాల్లో కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధుఆదర్శ్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య పాల్గొన్నారు.

త్వరలో వ్యవసాయ మార్కెట్‌లో నూతన దుకాణాల సముదాయం

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.20.46 కోట్ల అంచనా వ్యయంతో 160 దుకాణాల సముదాయాన్ని నిర్మించనున్నట్టు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులకు, వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బస్‌పాసుల పంపిణీ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం బీహెచ్ఈఎల్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు తన సొంత నిధులతో ఉచితంగా బస్‌పాసులను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ పాల్గొన్నారు.

గులాబీమయమైన ఇంద్రేశం

పటాన్‌చెరు: ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం పీఎస్ఆర్, ఆర్కేవన్ కాలనీలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామన్నారు. అనంతరం సాయివైభవ్ కాలనీలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. సర్పంచ్ నర్సింహులు, సీనియర్ నాయకులు బండి శంకర్, అంతిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివారెడ్డి, మెరాజ్‌ఖాన్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

వేడుకగా ఫలహారం బండి ఊరేగింపు



లింగంపల్లిలో జరిగిన ఫలహార బండి ఊరేగింపులో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ తదితరులు



బాపూనగర్ బోనాల వేడుకల్లో...

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి పలు ప్రాంతాల్లో జరిగిన శ్రావణ మాస బోనాల వేడుకల్లో లింగంపల్లి, బాపూనగర్‌లలో ప్రభుత్వ విప్ ఆరికెపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బోనాల వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్రి లింగంపల్లిలో ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో గాంధీ పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి.మోహన్‌గౌడ్, గణేష్ ముదిరాజ్, రాజుయాదవ్, రఘునాథ్‌రెడ్డి, రాంబాబు, పద్మారావు, కృష్ణయాదవ్, గోపాల్ ముదిరాజ్, రేవంత్‌రాజ్, దేవులపల్లి శ్రీనివాస్, గడ్డం రవియాదవ్ తదితరులు పాల్గొన్నారు.